# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 197 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శనివారం 06 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 197 06-09-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


### ఈ నెల 18 నుంచి ఏపీ అసెంబ్లీ

## వర్షాకాల సమావేశాలు




అమరావతి సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 18న ఉదయం 9 గంటలకు శాసనసభ ప్రారంభం కానుండగా అదే రోజు ఉదయం 10 గంటలకు శాసనమండలి ప్రారంభం కానుంది. సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనేది ఉభయ సభలు విడివిడిగా బీఏసీ సమావేశాలు నిర్వహించి నిర్ణయించనున్నాయి.




### ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే...

# సత్వర న్యాయం

- మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలతో వివాదాలకు పరిష్కారం
- విశాఖలో ఏడీఆర్ సెంటర్ ఏర్పాటుకు సిద్ధం
- ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాఖపట్నం సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం అందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ వ్యవస్థలో మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలే ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుందన్నారు. మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందుబాటులో ఉందని తెలిపారు. పురాణాల్లో శ్రీకృష్ణుడు ఓ సమర్థవంతమైన మీడియేటర్ గా వ్యవహరించారని ముఖ్యమంత్రి అన్నారు. గతంలో మన పూర్వీకులు,

- తరువాయి 2లో..



### నా లైఫ్ టీచర్..

# మా నాన్నే..

- తండ్రిని తలుస్తూ ప్రసంగాన్ని ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి లోకేష్.
- నేను అక్కడి వరకు వెళ్లానంటే కారణం నా టీచర్లే:
- విజయవాడలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు
- 75 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
- ప్రభుత్వ విద్యలో 'ఆంధ్ర మోడల్' తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలుస్తామన్న లోకేశ్



విశాఖపట్నం సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఓ బ్యాక్ బెంచర్‌నని, అలాంటి తాను ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం వరకు ప్రయాణించగలిగానంటే, దానికి ఏకైక కారణం తన ఉపాధ్యాయులు చూపిన మార్గమేనని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. గురువు లేనిదే ఏ మనిషి ఉన్నత స్థానానికి చేరుకోలేడని, తన జీవితంలో తల్లి తర్వాత తాను అత్యంత గౌరవించేది ఉపాధ్యాయులనేనని ఆయన ఉద్ఘాటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విజయవాడలోని ఏ-కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం గురుపూజోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి హాజరైన లోకేశ్, రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 175 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులకు పురస్కారాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, తన పాఠశాల రోజులను గుర్తుచేసుకున్నారు. "మిమ్మల్ని చూశాక నాకు నా స్కూల్ రోజులు గుర్తొచ్చాయి. నేను బాగా అల్లరి చేసేవాడిని, మాది రౌడీ బ్యాచ్. అలాంటి నన్ను మంజులా మేడమ్, ప్రిన్సిపల్ రమాదేవి గారు, ఆ తర్వాత పి. నారాయణ గారు, ప్రొఫెసర్ రాజిరెడ్డి గారు తీర్చిదిద్దారు. ఈ నలుగురు

- తరువాయి 2లో..



### తురకపాలెంలో వరుస మరణాలపై మరింత లోతుగా..

# పరిశోధన

- శని, ఆది వారాల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు జరిపించండి
- సోమవారం కల్లా ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం కావాలి
- కొత్త కేసులు నమోదు కాకూడదు - అందరిలో నమ్మకాన్ని పెంచండి
- వైద్యారోగ్య శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష



అమరావతి సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గత రెండు నెలలుగా గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో సంభవిస్తున్న వరుస మరణాలపైనా, ఆ గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న

- తరువాయి 2లో..

### సీఎం చంద్రబాబుకు అధునాతన ఫీచర్లతో

# కొత్త హెలికాప్టర్




అమరావతి సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

చంద్రబాబు కోసం అధికారులు కొత్త హెలిక్యాప్టర్ అందుబాటులోకి తెచ్చారు . సీఎం చంద్రబాబు ఎయిర్ బస్ హెచ్-160 మోడల్ హెలికాప్టర్ ను ఎంచుకున్నారు. ఇది అధునాతన ఫీచర్లతో ఉంది. ప్రతికూల పరిస్థితుల్లో కూడా ప్రయాణించేందుకు అణువుగా ఉంటుంది. హెలికాప్టర్లో పైలట్లతోపాటు ఆరుగురు ప్రయాణం చేయవచ్చు. ఇది రక్షణ పరంగా కూడా చాలా మంచిది. ప్రత్యేక ఫీచర్లు సైతం ఉన్నాయి. కొత్త హెలికాప్టర్ వల్ల సీఎం పర్యటనలు వేగవంతం అవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అయితే రెండు వారాలుగా హెలికాప్టర్ అందుబాటులోకి వచ్చింది. కానీ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే సీఎం భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైయస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ మరణం తర్వాత.. సీఎం పర్యటనలకు సంబంధించి చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే పాత బెల్ స్థానంలో కొత్త హెలికాప్టర్ అందుబాటులోకి తెచ్చారు...

### చంద్రబాబు గారూ... మీరు అనుకున్నంత

# పనీ చేశారు..

- ప్రజల ఆస్తులు దోచిపెడుతున్నారు.. చంద్రబాబుపై జగన్ ఫైర్
- కమీషన్ల కోసమే కాలేజీల ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపణ
- ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శ
- నెట్‌వర్క్ ఆస్పత్రులకు వేల కోట్ల బకాయిలు పెట్టారని వ్యాఖ్య
- తాము అధికారంలోకి వస్తే ఈ నిర్ణయాలను రద్దు చేస్తామని ప్రకటన



అమరావతి సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

చంద్రబాబు గారూ... మీరు అనుకున్నంత పనీ చేశారు అంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం ప్రజా సంపదను కొల్లగొడుతోందని, కమీషన్ల కోసం ప్రభుత్వ ఆస్తులను తమ వారికి కట్టబెడుతోందని మండిపడ్డారు. ఎన్నికల ముందు సంపద సృష్టిస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజల ఆస్తులను పప్పుబెల్లాల్లా పంచుతున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం,

- తరువాయి 2లో..



### రాష్ట్రంలో పెట్టుబడులకు

# సహకరించండి

- ప్రధానికి మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన మంత్రి నారా లోకేశ్...
- ఏపీ అభివృద్ధిపై కీలక చర్చ హస్తినలో ప్రధాని మోదీ తో మంత్రి నారా లోకేష్ సమావేశం
- ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు చేయూతనివ్వాలని వినతి
- విద్యా రంగ సంస్కరణలకు మార్గనిర్దేశం చేయాలని కోరిక
- రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహకారం ఇస్తామని ప్రధాని హామీ
- సెమీ కండక్టర్ యూనిట్ మంజూరుకు ప్రధానికి కృతజ్ఞతలు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం కోరే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు హస్తినలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, రాష్ట్రంలోకి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్

- తరువాయి 2లో..

### మానవ బాంబుల పేరుతో..

# బెదిరింపులు..

- ముంబైలో హైఅలర్ట్
- సిటీలో భారీగా భద్రతా బలగాలను మోహరించిన అధికారులు
- డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తో తనిఖీలు
- అనుమానస్పద కదలికలపై సమాచారం ఇవ్వాలంటూ ముంబైకర్లకు పోలీసుల విజ్ఞప్తి

ముంబాయి సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తీవ్ర కలకలం రేగింది. నగరానికి మానవ బాంబులను పంపించామని, భారీ పేలుళ్లతో ముంబైని కుదిపేస్తామని దుండగులు బెదిరింపు మెయిల్ పంపించారు. 'లష్కర్ ఏ జిహాదీ' అనే ఖాతా నుంచి ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ కు ఈ సందేశం వచ్చింది. నగరంలో 34 చోట్ల వాహనాల్లో మానవ బాంబులను

- తరువాయి 2లో..



## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలే

### -జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి




**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):** పట్టణంలోని 32వ వార్డులో ఉన్న ఎల్ ఈ -5, క్రాకర్స్ (మందు గుండు సామాన్లు) దుకాణాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణ నిర్వాహకులను పలు అంశాలపై ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం షాపు, లైసెన్స్ ఉందా లేదా అని పరిశీలించి, నిబంధనల ప్రకారం ఫైర్ సేఫ్టీ బాగున్నాయా, కండిషన్ ప్రకారం ఉన్నాయో లేవోనని పరిశీలించారు. ప్రభుత్వ లైసెన్సు లేకుండా మందు గుండు సామాగ్రి దుకాణాలను నిర్వహించినా, తయారు చేసినా, నిల్వ మందులు అమ్మే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఖతిబ్ కౌసర్ భానో తహసిల్దార్, ఎం.సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పుష్కలంగా యూరియా, ఎరువుల నిల్వలు

### -జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):** పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలోని మార్క్ఫెడ్ ఎరువుల గోడౌన్ ను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు కావలసిన యూరియా, ఇతర ఎరువులు సరిపడా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. రైతులు వారికి దగ్గరలో గల పిఏసిఎస్ సొసైటీలలో ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందని చెప్పారు. రైతులు సొసైటీలు, రైతు సేవా సేవ కేంద్రాల నుంచి పొందవచ్చని, ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీవో ఖతిబ్ కౌసర్ భానో, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, తహసిల్దార్ రాజరాజేశ్వరి, ఎంపిఓ సిహెచ్. రవికుమార్, వీఆర్వో భువన తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ వినాయకుడని గానంతో మెప్పించిన విజయలక్ష్మి



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 5(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఖైరతాబాద్ వేడుకలో భాగంగా తణుకు మల్కానీ విజయలక్ష్మిని గానార్చన చేయడం కోసం ఆహ్వానించారు. ఆవిడ సినీ గేయ రచయిత్రి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తెలంగాణ గణేష్ ఉత్సవ కమిటీ కార్యదర్శి కూడా. సెప్టెంబర్ 4 తారీకు గురువారం రోజు ఖైరతాబాద్ గణపతికి ఆమె భక్తితో గానార్చన చేయగా కమిటీ సభ్యులు ఆమెకు ఘన సత్కారం చేశారు. శుక్రవారం రాజమండ్రి పుష్కర్ ఘాట్ వినాయకుడిని సందర్శించిన సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ గణేష్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ ఆ గౌరీ శివ పుత్రుడు తనకు గానంతో అర్చించే వరం ఇచ్చినందుకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని భక్తి పారవశ్యంతో మనసులో స్వామికి ఆనంద నీరాజనం అర్పించారు.

## బ్రహ్మానంద రెడ్డి టోకు మార్కెట్ ఆకస్మిక తనిఖీ



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 5(తెలుగురాష్ట్రం విలేకరి):** పట్టణంలోని బ్రహ్మానంద రెడ్డి టోకు మార్కెటును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కర్నూల్ నుంచి మార్కెట్ కు వచ్చిన ఉల్లిపాయలను పరిశీలించారు. ప్రస్తుతం మార్కెట్లో పలుకుతున్న ఉల్లి ధరల వివరాలను రైతులను, హోల్సేల్ వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్నారు. ఉల్లిపాయల వేలంపాట విధానాన్ని జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. క్వింటాకు రూ.1,310 రూపాయలు ధర పలకడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లి రైతులు నష్టపోకుండా హోల్సేల్ వ్యాపారస్తులు ముందుకొచ్చి సాధ్యమైనంత మంచి ధరకు ఉల్లిపాయలను కొనుగోలు చేయాలని వ్యాపారస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా మార్కెట్ యార్డ్ ఏడి ఎం సునీల్ కుమార్, తాహసిల్దార్ ఎం సునీల్ కుమార్, రైతులు హోల్సేల్ వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్ నగర్ సొసైటీ అవకతవకలపై చర్యలు తప్పవు

### -టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 5(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**



భాస్కర నగర్ సొసైటీ వ్యవహారంపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చొరవతో విచారణ జోరుగా జరుగుతోందని, అవకతవకలపై చర్యలు తప్పవని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, భాస్కర్ నగర్ సొసైటీ అవకతవకలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఎమ్మెల్యే వాసు అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని గుర్తుచేసారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఆర్డీవో, జిల్లా సహకార అధికారి, జిల్లా రిజిస్ట్రార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసరు తదితరులతో కూడిన కమిటీ విచారణ వారంలోగా పూర్తికాగలదని తెల్పిందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారి ఆస్తులు సీజ్ చేయబడతాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. అలాగే గాంధీపురం సొసైటీ గురించి కూడా మీడియాలో వచ్చిన వార్తలపై విచారణ జరిపించాలని ఎమ్మెల్యే వాసు ఇప్పటికే కోరారని మజ్జి రాంబాబు తెలిపారు.

## వైభవంగా లక్ష్మీ గణపతి అన్నదానోత్సవాలు




**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 5(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** శుక్రవారం లక్ష్మి గణపతి వినాయక చవితి 6వ వార్షికోత్సవ వేడుకలలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తాడితోట, ఆంధ్రనగర్ లో ఈ రోజు పప్పు పులిహోర కేసరి మరియు దేవునికి ప్రీతి పాత్రమైన వంటలతో అన్నదాన సేవను నిర్వహించారు. సుమారు రెండు వేలకు పైగా భక్తులు విచ్చేసి కార్యక్రమంను జయప్రదం చేశారు. ఇంటి చిన్ని కృష్ణ కార్యదర్శి మాట్లాడుతూ ఈ అన్నధాన కార్యక్రమం నిర్వహించడం కమిటీ సభ్యులు అందరూ కూడా ఒకే కుటుంబం గలవారు మరియు ఇంటిపేరు గలవారే నాని ఇంటి చిన్ని కృష్ణ తెలిపారు. అంతేకాక గత 6 సంవత్సరాలుగా గణపతి ఉత్సవాలను అన్నదాన సేవా కార్యక్రమాలను జరుపుతున్నామని అన్నారు.వెంకట ప్రసాద్, ఇంటి సత్యం, సీతా రామ్, చిన్ని కృష్ణ, ఇంటి రమణమ్మ, శివలక్ష్మి, రమణ, పుష్ప కుమారి, కే. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నిట్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్, వెల్ఫేర్ డాక్టర్ కే.హిమబిందు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో అమూల్యమైనదని తెలిపారు. గురువే విద్యార్థుల జీవితానికి మార్గదర్శి అని చెప్పారు. విద్యార్థులను అజ్ఞానం నుంచి విజ్ఞానమనే వెలుగులు దిశగా నడిపించేది ఉపాధ్యాయులేనని వివరించారు. ముందుగాభారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ లు డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ శీనివాసన్, ఆచార్యులు డాక్టర్ పి.శంకర్,డాక్టర్ కార్తికేయ శర్మ,డాక్టర్ అమరేంద్ర రెడ్డి, డాక్టర్ పి.కిశోర్, డాక్టర్ ప్రత్యూష, సాస్ అసిస్టెంట్లు సంధ్యారాణి, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



**పోలవరం, సెప్టెంబర్ 5 (తెలుగు రాష్ట్రం విలేకరి):** కొయ్యలగూడెం పట్టణంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గులాబ్ మాస్టర్ ని సన్మానించి అశ్విర్వాదం తీసుకొని అనంతరం ఉపాధ్యాయులకు పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లడుతు మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తామని మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సెప్టెంబర్ 5వ తేదీన జరుపుకోవడం చాలా గొప్ప విషయం అని బాలరాజు అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత దేశంలో మొదటి ఉపరాష్ట్రపతిగా తత్వవేత్తగా పనిచేశారని బాలరాజు గుర్తు చేశారు. రాధాకృష్ణన్ తన జీవితంలో 1931 లో నైట్ హెూ ట్ 1954 భారత దేశంలో అత్యున్నత పౌర పుష్కరమైన భారతరత్న పొందారని 1963 లో బ్రిటిష్ రాయల్ ఆర్డర్ ఆఫ్ గౌరవ సభ్యత్వంతో సహా అనేక ఉన్నత పరిష్కారాలను పొందాలని బాలరాజు అన్నారు. రాధాకృష్ణ భారత దేశంలోని వెనకబడిన వృద్ధుల కోసం లాభ పేక్ష లేని సంస్థ ఎల్పిజి ఇండియా వ్యవస్థాపకులతో ఒకరిని అన్నారు. రాధాకృష్ణన్ 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పని చేశారని భారతీయ రాజకీయ, తత్వవేత్త అని, రాజనీతిజ్ఞుడని బాలరాజు అన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):** నియోజకవర్గ శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను అందించిన జనసేన పార్టీ నాయకులు, పెంటపాడు మండలం పరిమళ్ళ గ్రామం, రావిపాడు గ్రామం, తాడేపల్లిగూడెం మండలం మాధవరం గ్రామ వాసులకు సుమారు 2,97,998 లక్షల రూపాయలు చెక్కులను అందించారు. సస్పెల్లి శ్రీనివాస్, గోపిశెట్టి సూరిబాబుకి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లా బాబి, తోట రాజా, పైబోయిన వెంకటరామయ్య, ములగాల శివ, దొరబంధం సురేష్, గట్టెం నాని, అడబాల మురళి, ముఖేష్, కాజులూరి దుర్గా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ట్రాక్టర్ పై వెళ్లి బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**వి ఆర్ పురం, సెప్టెంబర్ 5 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ఇటీవల సంభవించిన శబరి, గోదావరి వరదల ముంపు మండలాలైన వి ఆర్ పురం, కూనవరం, గ్రామాలలో వడ్డేగూడెం ప్రమాదమైన కల్వర్టు మీద ట్రాక్టర్ పై వెళ్లి వడ్డీగూడెం ప్రజలను శుక్రవారం ఎమ్మెల్యే శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు మట్టం విజయభాస్కర్ పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ఎమ్మెల్యే అయిన తర్వాత మొట్టమొదటిగా అసెంబ్లీలో రంపచోడవరం నుండి పోలవరం గురించి ప్రస్తావించాను. పోలవరం ప్యాకేజీ 800 కోట్లు రూపాయలు ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శబరి గోదావరి వరదలు సంభవించినప్పుడు తక్షణ సహాయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబానికి 3000 రూపాయలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని తెలియజేశారు. వరదలు వచ్చి నెల రోజులు గడుస్తున్న వరద బియ్యం ఇవ్వలేదని తెలపగా వెంటనే స్పందించి రేషన్ కార్డు ఉన్నవారికి, రేషన్ కార్డు లేని కుటుంబానికి రెండు, మూడు రోజుల్లో 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేసే బాధ్యత తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు. పోలవరం ప్యాకేజీ స్ట్రక్చర్ వాల్యూషన్ రానివారికి ప్యాకేజీ అందే విధంగా చర్యలు తీసుకుంటాం. పోలవరం ముంపుకు గురి అవుతున్న ప్రతి కుటుంబానికి ఇంటి స్థలాలు ఇప్పించి ఇల్లు కట్టించే వరకు సొంత బాధ్యతగా తీసుకొని సీఎం దృష్టికి తీసుకువెళ్లి మీకు రావలసిన ఉపాధి అందే విధంగా చేస్తామని గ్రామస్తులకు తెలియజేశారు. వరదలు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ పునరావస కేంద్రాలకు వెళ్లాలని, చేపలు వేటకు నదిపై ప్రయాణాలు చేయకూడదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాణ, దన నష్టం లేకుండా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**చింతూరు, సెప్టెంబర్5 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ , విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించారని రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి భారత దేశానికి రాష్ట్రపతి పదవి అలంకరించిన మహనీయుడన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు బావి భారత పౌరులుగా తిర్చిదిద్దే భాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.అప్పనమ్మ, కె.శకుంతల, జి.హారతి, కె.శైలజ, ఎమ్. నాగమోహన్ రావు, ఆర్. మౌనిక, జి.సాయి కుమార్, బి.శ్రీనివాసరావు, ఎన్. ఆనంద్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కూటీని ఢీకొన్న బైకు.. మహిళకు తీవ్ర గాయలు



**పోలవరం, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):** పోలవరం నుండి దొండపూడి వెళ్లే రహదారిలో కొత్త సింగనపల్లి వైపు ప్రయాణిస్తున్న స్కూటీని గుర్తుతెలియని యువకుడు బైకుతో ఢీకొని పరారయ్యాడు. ఈ ప్రమాదంలో కవ్వసు వెంకటలక్ష్మి రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి రోడ్డు మీద పడి ఉండడంతో స్థానికులు అంబులెన్సుకి సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను పోలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగ అక్కడ సిబ్బంది పేషెంట్ కి ఫస్ట్ ఎయిడ్ చేసి మెరుగైన చికిత్స నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.

# ఘనంగా మిలాదుల్ నబి



**పోలవరం, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):** పోలవరంలో అహలె సున్నత్ వల్ జమాత్ మసీద్ కమిటీ మీలాదున్-నబీ (ప్రవక్త మహ్మద్ జన్మదినం) పవిత్ర ఊరేగింపు ముస్లిం సోదరులు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. మసీద్ గురువు మాట్లాడుతూ ప్రేమ త్యాగం సేవ మార్గంలో ఎందరినో సన్మార్గంలో నడిపించి ప్రపంచంలో శాంతిని నెలకొల్పిన వారు మహమ్మద్ ప్రవక్త అన్నారు అల్లా మార్గంలో నడిచి అందరిని నడిపించారని పేర్కొన్నారు.ఉదయం మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపి, . అనంతరం పోలవరం మెయిన్ రోడ్ వీధి వీధులు ఊరేగింపులు నిర్వహించి, ప్రవక్త బోధనలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మసీద్ అధ్యక్షులు యాసిన్ షరీఫ్ మాట్లాడుతూ, ప్రవక్త మహ్మద్ చూపిన మార్గం సత్యం, అహింస, సౌభ్రాతృత్వం, సమానత్వం అని, ప్రతి ఒక్కరూ వాటిని అనుసరించాలన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# లక్ష్య సాధనతో ముందుకు వెళ్లాలి ఎమ్మెల్యే రోషన్ కుమార్



**లింగపాలెం, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేఖరి):** లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో అనన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ హాజరయ్యారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ ఉన్నతమైన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.సరైన లక్ష్యాన్ని ఎన్నుకోవాలి అది సాగించే దిశగా ప్రయాణం ఉండాలన్నారు.నిబద్ధతతో, క్రమశిక్షణతో, పాజిటివ్ ఆటిట్యూడ్ తో ముందుకు సాగినప్పుడు లక్ష్య సాధన సునాయాసం అవుతుందన్నారు. ఉన్నత ఆశయాలతో ముందుకు సాగినప్పుడు విజయం వరించడం తథ్యం అన్నారు. సమాజంలో భాధ్యత గల యువతను తయారు చేసే శిల్పులు ఉపాధ్యాయులని, వారిని ఎల్లపుడు గౌరవించాలని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులకూ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.అనన్య పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, అనన్య విద్యాసంస్థల డైరెక్టర్ బొల్లిన రాంబాబు, కరెస్పాండంట్ సీత రత్నకుమారి, అడ్మినిస్ట్రేషన్ వింగ్ ఓబిళ్లనేని పుల్లారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో "మినిస్టర్ వైట్" షాప్ ప్రారంభం



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్5 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాజమండ్రిలో ఘనంగా "మినిస్టర్ వైట్" షాప్ ప్రారంభమైనది. రాజమండ్రి మెయిన్ రోడ్డులో షాపు ప్రారంభించినట్లు సిబిఓ సురేష్ రామ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్రాలో రాజమండ్రిలో 8వ బ్రాంచ్ అని, దేశవ్యాప్తంగా 50 కి పైగా తమకు బ్రాంచ్ లో ఉన్నాయని ఆయన అన్నారు. రానున్న దసరా పండుగకు కస్టమర్స్ కి అందుబాటు ధరలో అన్ని రకాల వెరైటీలతో తమ షాపు ముస్తాబయిందని ఒకసారి తమ షాపుకి సందర్శించి తమకు నచ్చిన దుస్తులను కొనుక్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా తమకంటూ ఒక గుర్తింపు ఉందని, ఆంధ్రాలో రాజమండ్రిలో ఇక్కడ షాప్ ప్రారంభించడం తనకు ఎంత సంతోషకరంగా ఉందని సురేష్ తెలిపారు. ప్రారంభం ధర 595 నుంచి ప్రారంభమై క్వాలిటీ పరంగా ధర పెరుగుతుందని ఆయన అన్నారు. తమ షాపులో యాక్సిస్సోరీస్, సింగిల్ దోతి, డబుల్ దోతి, వెడ్డింగ్ సిల్క్ కాంబో, వెడ్డింగ్ షర్ట్స్, కాటన్ వైట్ షర్ట్స్ అండ్ ధోతి కాంబో, కాటన్ కలర్ షర్ట్స్, షర్టింగ్స్ అండ్ షఉటింగ్స్ కొత్త ఆల్ వెరైటీస్ లభిస్తాయని ఆయన చెప్పారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ పాల్గొనడం తనకెంతో ఆనందకరంగా ఉందని, హిందూ సాంప్రదాయాలను కట్టుబాట్లకు అనుకూలంగా ఇక్కడ వస్త్రాలు ఉన్నాయని, ఇంతటి చక్కటి అవకాశం రాజమండ్రి ప్రజలకు అందించినందుకు షాపు యజమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.. రాజమండ్రి పరిసర ప్రాంతంలోని ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సి బి ఓ రామ సుబ్రహ్మణ్యన్ పాటు డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్, ఆర్.ఎస్.ఎం. శర్వణన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రోషన్ కు ఏఎంసి చైర్ పర్సన్ ధన్యవాదాలు




**చింతలపూడి, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేఖరి):** చింతలపూడిలోని ఎమ్మెల్యే రోషన్ కుమార్ కార్యాలయంలో ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి చింతలపూడి ఏఎంసి చైర్ పర్సన్ చీరాల దుర్గా పార్వతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్ పర్సన్ మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఇంతటి మాత్ర బాధ్యతలు అప్పగించిన కూటమి ప్రభుత్వానికి, రోషన్ కుమార్ కి నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అలాగే నాకు అప్పగించిన బాధ్యతలు నిజాయితీగా నిర్వహిస్తానని చైర్ పర్సన్ తెలిపారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ నూతన ఏఎంసి చైర్ పర్సన్ ను అభినందించారు. అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. మీ మీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు జాగ్రత్తగా నిర్వహించాలని తెలియజేశారు. ఎమ్మెల్యే దంపతులు, ఏఎంసీ చైర్ పర్సన్ దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కు అడిషనల్ ఎస్పీగా పదోన్నతి



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 5(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** జిల్లా పోలీసు కార్యాలయంలో హెూంగార్డ్ డి.ఎస్.పిగా విధులు నిర్వర్తిస్తున్న కే.ఎస్.ఎస్. శ్రీనివాస్ అడిషనల్ ఎస్పి(ఏ.ఆర్)గా పదోన్నతిపై నంద్యాల జిల్లాకు వెళుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అడిషనల్ ఎస్పీకి అభినందనలు తెలిపారు. పోలీసు సేవలో కృషి, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేస్తే పదోన్నతి సహజమని, బాధ్యతలు పెరిగినకొద్దీ నిబద్ధత, సేవాభావం మరింత పెరుగుతాయని, పదోన్నతి కేవలం గౌరవం కాదు, అది మరింత కర్తవ్యబాధ్యతను గుర్తు చేసే అంశం అని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో డిపార్ట్మెంట్ కు మరిన్ని విశిష్టమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా పోలీసు అధికారులు అడిషనల్ ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే తెల్లంను సన్మానించిన ఆదివాసి టాప్ టెన్ టీం



**కూనవరం, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):** భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావును మర్యాద పూర్వకంగా కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో కేసు వేసి ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాన్ని ధైర్యంగా ఒక ఆదివాసి ఎమ్మెల్యేగా ముందుకు రావడం మాకు గర్వకారణంగా ఉందని ఈ విషయంలో యావత్తు ఆదివాసి సమాజం రెండు తెలుగు రాష్ట్రాల ఆదివాసి ప్రజలు మీకు అండగా ఉంటారని తెలియజేస్తూ ఎమ్మెల్యే ను సాలువతో సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివా సి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖబర్దార్ లంబాడ నాయకుల్లారా ఆదివాసీల జోలికి వస్తే ఆదివాసీల సంప్రదాయ ఆయుధాలైన విల్లంబులతో సమాధానం చెప్తామని,మీకు దమ్ము ,ధైర్యం ఉంటే ఏ కమిషన్ ? ఏ కమిటీ ? ఏ రాజ్యాంగం ప్రకారం మీరు గిరిజనులుగా గుర్తింపబడ్డారో కోర్టులో తెలపాలని అన్నారు. అంతేగాని మాకు రాజకీయ బలం, ఆర్థిక బలం ,జన బలం ఉందని విర్రవీగితే సహించేది లేదని హెచ్చరించారు. ఆదివాసులకు అండగా ఉన్న మా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గారిని మీకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఆదివాసి టాప్ టీం నాయకులు బడిసే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లంబాడీలు ముమ్మాటికి ఆదివాసులు కారని వారు ఇతర రాష్ట్రం నుండి వలస వచ్చి ఆదివాసులకు దక్కవలసిన రిజర్వేషన్ ఫలాలను దోచుకుంటున్నారని వారిని ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు గ్రామస్థాయి నుండి ఉద్యమాలు ఉదృతం చేస్తామని అన్నారు . ఈ సమావేశంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను, ఆదివాసి సంక్షేమ పరిషత్తు రాష్ట్ర నాయకులు కూర నాగేశ్వరావు,టాప్ టెన్ టీం నాయకులు కంగాల కోటేశ్వరావు, పూనెం శ్రీకాంత్ ,తుర్రం అర్జున్ , ఎస్ వెంకటేష్, సరియం వీరు, కుంజ రమేష్ ,కాక రవి ,కాక సమ్మి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన దొంగలు అరెస్ట్

## -12 బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు



**కోరుకొండ, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):** గాదరాడకు చెందిన ద్విచక్ర వాహనాలను దొంగిలించిన ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 12 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు రాజమహేంద్రవరం ఉత్తర మండల డిఎస్పి వై శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం కోరుకొండ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో డీఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ గాదరాడకు చెందిన అల్లాడి విజయకుమార్, వనం సురేష్, వనం లోవరాజు జూదం, మద్యం వంటి చెడు వ్యసనాలకు బానిసై,అక్రమంగా డబ్బు సంపాదించాలని దురుద్దేశంతో పార్కు చేసిన వాహనాలను రాత్రి వేళలో దొంగిలిస్తున్నట్లు తెలిపారు. కోరుకొండ పోలీసులకు రాబడిన సమాచారం ప్రకారం గాదరాడలో వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 12 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఏ వన్ ముద్దాయి అల్లాడి విజయకుమార్ పై కోరుకొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా, ప్రస్తుతం బెయిల్ పై ఉన్నాడన్నారు. ముద్దాయిలపై కేసు నమోదు చేసి, రాజమహేంద్రవరం కోర్టుకు తరలిస్తున్నామన్నారు. ఈ కేసులో చేకచక్యం ప్రదర్శించిన హెడ్ కానిస్టేబుల్ వి శ్రీను, పవన్, వరప్రసాద్, పాపినాయుడులను డిఎస్పి వై. శ్రీకాంత్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, ఎస్సై నాగార్జున తదితరులు అభినందించారు.

# నిర్వాసిత భూములపై ఎర్రజెండాలు పాతడాన్ని ఆపించండి

## -ఎమ్మెల్యే శిరీష దేవికి వినతి పత్రం అందజేసిన బిజెపి నేతలు



**కూనవరం, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):** ముంపు మండలాల్లో గత నెల రోజులుగా సిపిఎం గిరిజన సంఘం నిర్వాసిత గిరిజనేతుల పేదల భూములపై జండాలు గుచ్చి భయభ్రాంతులు చేస్తూ పూర్తి నష్టపరిహారం రానటువంటి పేదలపై కక్షపూరితంగా సిపిఎం వ్యవహరిస్తున్న తీరును అరికట్టాలని, బ్యాక్ వాటర్ వచ్చేంతవరకు వారిని స్వేచ్ఛగా జీవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు దృష్టికి, తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరుతూ వరద పర్యటన సందర్భంగా వి ఆర్ పురం మండలానికి వచ్చేసిన రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి భారతీయ జనతా పార్టీ, మరియు స్థానిక బాధ్యత రైతులు కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా స్థానికంగా నిర్వాసిత గిరిజనేతర పేద రైతులు పడుతున్న బాధలు వివరించారు. ఆనాడు గత ప్రభుత్వం పోలవరం బ్యాక్ వాటర్ వచ్చేంతవరకు నిర్వాసితులు తమ భూములు కొనసాగు వచ్చు అని గుర్తు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లారు.కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా ప్యాకేజీ రాని రైతులు అభద్రతాభావనికి గురవుతున్నారని సిపిఎం వారికి నచ్చని వారిని భూస్వాములుగా చిత్రకరిస్తున్నారని ఈ ప్రాంతంలో భూస్వాములు ఎవరూ లేరు అని ఎమ్మెల్యే కు తెలిపారు. వ్యవసాయ తరుణంలో ప్రస్తుత పరిస్థితులు వలన వ్యవసాయ పెట్టుబడును కూడా రాకుండా అడ్డుకుంటున్నారని వేరే ప్రాంతాలలో పునరావాసం కొంతమంది ఇక్కడ ఎటువంటి పునరావసం పొందని భూములలో జెండాను గుచ్చుతున్నారని రాజకీయ దురుద్దేశంతో కక్షపూరితంగా వారు చేస్తున్న వివరాలను ఎమ్మెల్యే కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అందరికీ న్యాయం చేస్తుందని ఈ విషయాన్ని తక్షణమే పరిష్కరిస్తానని హామీఇచ్చారు. ఈ వినతి పత్ర సమర్పించిన వారిలో ముత్యాల రాంబాబు, కారం దారయ్య,మాజీ అసెంబ్లీ కో కన్వీనర్ సొంది నాగేశ్వరావు గిరిజన మోర్చా డివిజన్ నాయకులు ఉయిక రత్తయ్య కరక పవన్, కడుపు వెంకటరమణ, బొర్ర కామేశ్వరి, గుటాల రాంబాబు, కారం ప్రసాదు, నాలారపు దివాకర్, కోట్ల అప్పారావు, ముత్యాల హరినాథ్, మింతుల సత్యనారాయణ, మింతుల ప్రవీణ్, ముత్యాల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధన తో ముందుకు వెళ్లాలి

## ఎమ్మెల్యే రోషన్ కుమార్







**చింతలపూడి సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ధర్మాజీ గూడెంలో అనన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూఉన్నతమైన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి సరైన లక్ష్యాన్ని ఎన్నుకోవాలి అది సాగించే దిశగా ప్రయాణం ఉండాలినిబద్ధతతో, క్రమశిక్షణతో, పాజిటివ్ ఆటిట్యూడ్ తో ముందుకు సాగినప్పుడు లక్ష్య సాధన సునాయాసం అవుతుంది ఉన్నత ఆశయాలతో ముందుకు సాగినప్పుడు విజయం వరించడం తథ్యం,సమాజంలో భాధ్యత గల యువతను తయారు చేసే శిల్పులు ఉపాధ్యాయులని, వారిని ఎల్లపుడు గౌరవించాలని, ఈ సందర్బంగా ఉపాధ్యాయులకూ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేసారు, అనన్య పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి,ఈ కార్యక్రమం లో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అనన్య విద్యాసంస్థల డైరెక్టర్ బొల్లిన రాంబాబు, కరెస్పాండెంట్ సీత రత్నకుమారి, అడ్మినిస్ట్రేషన్ వింగ్ ఓబిళ్లనేని పుల్లారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య, ఆరోగ్య శాఖ లో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయండి



**కూనవరం, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):**

ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు ముంపు మండలాల వరద ప్రాంతాల పర్యటనలో భాగంగా కూనవరం మండలం, కోతులగుట్ట గ్రామానికి విచ్చేసిన రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ యంఎల్ఏ శ్రీమతి మిరియాల శిరీష దేవిని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ కమిటి ప్రధాన కార్యదర్శి తాటి రామకృష్ణ ఆధ్వర్యంలో కలిశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న సమస్యలను వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు యంఎల్ఏకి సమస్యలను క్షుణ్ణంగా వివరించారు. అనంతరం జోగారావు మాట్లాడుతూ డిఎస్సీ ద్వారా నియామకం పొందిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, అప్పటి వరకు వంద శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని కోరడం జరిగిందని అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చాలా తక్కువ జీతం ఇస్తున్నారు. వారి జీతాన్ని పెంచేలా చూడాలని అడిగారు. అదే కాకుండా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించేల చూడాలని యంఎల్ఏని కోరారు. స్థానికంగా చింతూరు డివిజన్ లో 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో గత నాలుగు సంవత్సరాలుగా సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు ఆ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ఏజెన్సీ వ్యాప్తంగా 6 ఐటిడిఏల పరిధిలో దాదాపుగా 600 మందికి పైగా కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఉన్నారు. వీరి రెగ్యులర్ కోసం అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు. యంఎల్ఏ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలు ఆచరణీయం

## ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్




**చింతలపూడి, సెప్టెంబర్ 5 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనదని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే రోషన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారత దేశ 2వ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ మహోన్నత తత్వవేత్త, మహా మనిషి భారత దేశ తొలి ఉపరాష్ట్రపతిగా 2వ రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.ఆయన తన జీవితకాలమంతా విజ్ఞాన వ్యాప్తికి కృషి చేశారని, వందకు పైగా పురస్కారాలు పొందారని ఎమ్మెల్యే కొనియాడారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ బాటలో నేటి ఉపాధ్యాయులు పయనించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. సమాజంలో గురువుల పాత్ర ప్రధానమైనదని, సమాజంలో ఎన్నో వృత్తులు ఉన్న ఉపాధ్యాయ వృత్తికి దక్కే గౌరవం అన్నిటికన్నా గొప్పదన్నారు. ఉపాధ్యాయుడు మాత్రమే తన శిష్యులందరూ ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరుకుంటారని తెలిపారు. మరి వృత్తిలోనూ ఇది సాధ్యం కాదన్నారు. తన విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసే గొప్పతనం ఉపాధ్యాయులకు ఉంటుందన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆపన్న హస్తం





**పెదవేగి సెప్టెంబర్ 5 ఎర్లీ పోస్ట్ (తెలుగురాష్ట్రం విలేకరి):**

పేద బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాల అండగా ఉండడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు ఆపదలో అపన్న హస్తం అందిస్తూ నియోజకవర్గ పరిధిలోని పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన దాదాపు రూ.15లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్దు దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించారు.. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు పత్రాలను స్వీకరించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న నియోజకవర్గ పరిధిలోని దెందులూరు మండలం, ఏలూరు రూరల్ మండలంలోని పలువురు బాధితులకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారికి మంజూరు అయినా రూ. 15 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం అభివృద్ధి సంక్షేమ పాలన అందించడంతోపాటు అనారోగ్య ఆపదల వంటి పరిస్థితుల్లో కూడా వారికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్....

## -ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....




**తెలుగు రాష్ట్రం ప్రతినిధి (సెప్టెంబర్ 5 )**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాడపాలెం కార్యాలయంలో ఆయన నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి 48 వినతులు అందాయి. ఈ వినతులపై ఆయన తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# కాలుష్యం మాఫియా రుచి పతంజలి తో జనసంద్రంలో కాలుష్యం.







**తెలుగు రాష్ట్రం ప్రతినిధి కాకినాడ( సెప్టెంబర్ 5)**

కాలుష్యం మాఫియా రుచి పతంజలి తో జనసంద్రంలో కాలుష్యం. మా ఊరు ను కాపాడండి మహాప్రభువు అంటున్న కొండపల్లి కృష్ణమూర్తి నాయకులు కనుసన్నల్లో కాలుష్యం కన్నెర్ర చేస్తున్నా... చీమకుట్టినట్లు కనిపించకపోవడం వెనక అనేక అనుమానాలు వెలువడుతున్నాయి. పెద్దాపురం మండలంలో ఏడీబీ రోడ్డును ఆనుకుని ఉన్న రుచి పామాయిల్ ఫ్యాక్టరీ నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమ ఇష్టారాజ్యంగా నడిపిస్తుండటం వల్ల పర్యావరణ పరిరక్షణ కంచె చేనుమేసినట్లు చందంగా మారింది. కొంతమంది నాయకులు అధికారులు జేబుల్లో చిల్లరవేసుకున్న చందంగా రుచి పామాయిల్ తో చేతులు కలిపి పచ్చని గ్రామాన్ని కాలుష్య జలాల గ్రామాంగా మార్చారు. అందరూ నాయకులే కొందరే దొంగల చేతి వాటం అన్న చందంగా మారారు.గ్రామాన్ని అమ్మేసి అదేగ్రామంలో తిష్ట వేసిన దళారాలు కొండపల్లి కృష్ణమూర్తి వివరణ అడగ్గా అనేక సార్లు ఫిర్యాదు చేయడం జరిగింది అని అనేకసార్లు గ్రీవెన్స్ సెల్ కంప్లీట్ ఇవ్వడం కూడా జరిగిందని స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప కూడా చెప్పడం జరిగిందని ఆ మధ్య పెద్దాపురం పర్యటన కీ విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయిడు కీ తెలియపరచిద్దామనుకున్నాను గాని అపాయింట్మెంట్ దొరకలేదని కృష్ణమూర్తి అన్నారు గ్రామంలో కలుషిత నీరు వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని దీని మీద చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు మరింత సమాచారం మీ పెన్ పోరాటం ప్రత్యేక కథనాలు ...

# రాయభూపాలపట్నం గ్రామంలో 150 ఏళ్ళ లక్ష్మి గణపతి



**తెలుగు రాష్ట్రం ప్రతినిధి కాకినాడ (సెప్టెంబర్ 5 )**

కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం రాయభూపాలపట్నం గ్రామం లో 150 ఏళ్ళ లక్ష్మి గణపతి ఆలయంలో ఘనంగా చవితి మహోత్సవ ప్రారంభమయ్యాయి .ఆర్ బి పట్నం గ్రామం లో చాళుక్యులు కాలం నాటి రాతి వినాయక విగ్రహంనికి భక్తి జనం భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు.రాతి వినాయక భక్తులకు ఆకర్షిస్తుంది.రాఘవ మ్మ చెరువుగట్టు పై ఉన్న విగ్రహం సుమారు 150 సంవత్సరాల కిందట జరిగిన తవ్వకాల్లో బయటపడినట్లు ప్రచార%శీ% లో ఉంది ఈ రాతి విగ్రహం ఎత్తు సూమూరు 9 అడుగులు వెడల్పు 7 అడుగులు చాళుక్యుల కాలం నాటి చారిత్రాత్మక విగ్రహాన్ని చెప్తుంటారు.చవితి వేడుకలు పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తుంటారు.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలులి



తెలుగు రాష్ట్రం ప్రతినిధి కాకినాడ (సెప్టెంబర్ 5 ):

విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు ప్రాథమిక హక్కులు, బాధ్యతలను బోధిస్తూ సమాజహితం వైపు నడిపే గురువుల పాత్ర అనిర్వచనీయం అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం టీచర్స్ డే సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులైన అవార్డులు అందుకున్న విశ్రాంతి ఉపాధ్యాయులు కాజులూరు మండలం కోలంక పాఠశాలకు చెందిన పెంకె వెంకటరమణ, పెదపూడి మండలం కుమార్ ప్రియం పాఠశాలకు చెందిన ఎన్. రాఘవరావులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి ఎనలేని గౌరవాన్ని తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును దేశవ్యాప్తంగా టీచర్స్ డేగా జరుపుకుంటామని తెలిపారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు ఉపాధ్యాయులను సత్కరించి గౌరవించుకోవడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు.సీనియర్ టీడీపీ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీయలు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, ఉపాధ్యాయ వృత్తి నుండి రాధాకృష్ణన్ దేశ రాష్ట్రపతి పదవిని అలంకరించారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలైన విశ్రాంతి ఉపాధ్యాయులు మాట్లాడుతూ సానా సతీష్ బాబు వారి సహచరులు అభిమానులు కార్యాలయ సిబ్బంది ప్రజా సమస్యలపై గొప్పగా స్పందిస్తున్నారని వీరందరి మధ్య తాము సత్కారాన్ని పొందడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాసరావు బున్ని, చింతపల్లి అర్జున్, జున్నూరు బాబ్జి, న్యూటన్ ఆనంద్, డి ఆర్ యు సి సి సభ్యులు అనిల్ , బండి నరేంద్ర,కాకరపల్లి చలపతిరావు, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికీ ముందస్తు వైద్యం కోసం ఎల్.ఓ.సిలు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



తెలుగు రాష్ట్రం ప్రతినిధి కాకినాడసెప్టెంబర్ 5 :

జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన ఉప్పలపాటి రవికుమార్, వల్లూరి ప్రసాద్ ఇద్దరికీ ముందస్తు వైద్యం కోసం ఎల్.ఓ.సి అందజేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి వైద్యం కోసం కూటమి ప్రభుత్వం అను చర్యలు తీసుకుంటుందని ముఖ్యంగా పేదవాడి వైద్యం చేయించుకుంటే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వైద్య ఖర్చులు నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని అదేవిధంగా ఎవరైనా ముందస్తు వైద్యం కోసం ముఖ్యమంత్రికి నా లెటర్ ద్వారా అర్జీ పెట్టుకుంటే వారికి ఎల్ఓసిలు అందజేస్తున్నామని అందులో భాగంగా ఈరోజు మండలంలో ఇద్దరికీ వైద్య ఖర్చు నిమిత్తం ఎల్ఓసి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్ల చంటిబాబు, గాజింగం సత్తిబాబు, బదిరెడ్డి అచ్చన్న దొర, దాసరి సీతారామకృష్ణ, బదిరెడ్డి బాబి, గల్లా రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలిగా ఉన్న నన్ను.. ఈ స్థాయికి తీసుకొచ్చారు: అనిత

అమరావతి సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు మారుపేరని.. తనకు మార్గదర్శకుడని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో ఎంతో మంది ముఖ్యమంత్రులను, మంత్రులను, ఉన్నత స్థాయి వ్యక్తులను తయారు చేసిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. "ఓ సామాన్య ఉపాధ్యాయురాలిగా ఉన్న నన్ను గుర్తించి ఓ రాజకీయ నాయకురాలిగా తీర్చిదిద్ది, హోంమంత్రి స్థాయికి తెచ్చిన ఘనత చంద్రబాబుదే. అడుగడుగునా తనను ప్రోత్సహిస్తూ, ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కలిగించిన గురువు, దైవం ముఖ్యమంత్రి చంద్రబాబుకి గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని పాదాభివందనం చేస్తున్నాను. ప్రతిక్షణం ఆయన ఆలోచనలు, ఆశయాలను ముందుకు నడిపిస్తూ వారి శిష్యురాలు అని గర్వంగా చెప్పుకునేలా చేస్తానని మాట ఇస్తున్నాను" అని అనిత పేర్కొన్నారు.

## యూరియా సరఫరాపై కలెక్టర్లు దృష్టి సారించాలి

### మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




**యూరియా సరఫరా సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి అధిగమించాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రాష్ట్రంలో యూరియా నిల్వలు, పంపిణీ, సరఫరాలపై కృష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లతో అచ్చెన్నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.**

భవిష్యత్ అవసరాల దృష్టిలో పెట్టుకుని రబీ సీజన్?కు దాదాపు 9.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కేటాయించిందనీ మంత్రి అచ్చెనాయుడు వెల్లడించారు. రైతులు ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అధికారిక లెక్కలకు, గ్రౌండ్ లెవెల్?లో ఉన్నటువంటి యూరియా నిల్వలకు తేడా లేకుండా పర్యవేక్షణ చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో ఉన్నటువంటి యూరియా నిల్వల గురించిన వివరాలను అత్యవసరంగా అందచేయాలని కలెక్టర్లను కోరారు. యూరియా సరఫరాకు చర్యలు: కృష్ణా, బాపట్ల, కడప, జిల్లాల్లో ఇబ్బందులు ఎక్కువగా వస్తున్నాయని, వీటిపై త్వరితగతిన స్పందించి కలెక్టర్లు సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. యూరియా నిల్వలు ఎక్కువగా ఉన్నటువంటి ప్రాంతాల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు యూరియా సరఫరా చేసే విధంగా కలెక్టర్లు చర్యలు చేపట్టాలని రవాణా ఖర్చులను ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు.గంగవరం, కాకినాడ పోర్టుల నుంచి రాష్ట్రానికి రావలసిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే విధంగా పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో రాష్ట్ర అధికారులు సమన్వయం చేసుకుని అనుకున్న సమాయానికి యూరియా అందే విధంగా సమన్వయం చేసుకోవాలని సూచించారు. తప్పుడు కథనాలపై స్పందించాలని, ప్రతిరోజు వాస్తవికత విషయాలను, యూరియా నిల్వల గురించి కలెక్టర్లు మీడియాకు వివరించాలని తెలిపారు. ఏప్రిల్, జులై నెలల అమ్మకాలిలా! రాష్ట్రంలో బుధవారం నాటికి సరాసరి 5లక్షల 69వేల టన్నుల యూరియా విక్రయాలు జరిగాయి. ఇందులో మార్క్‌ఫెడ్ ద్వారా 2 లక్షల 4వేల టన్నులే విక్రయించారు. అంటే మొత్తం అమ్మకాల్లో 35.85 శాతం మాత్రమే నమోదు కావడం గమనార్హం. అయితే వచ్చిన యూరియాలో ఎవరికెంత కేటాయించారో ఏ నెలలో ఎంత అమ్మారో కూడా లెక్కలు చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఎందుకంటే ఆధార్ కార్డు తీసుకెళ్లినా నంబర్/ఓటీపీ చెప్పినా ఎరువులు ఇచ్చేస్తారు. అంటే పొలం వేయకపోయినా వెళ్లి తీసుకోవచ్చు. దాంతో వ్యాపారులు సైతం తమకు నచ్చినవారికి ఆధార్ నంబర్లతో బిల్లులు రాసేయొచ్చు. ఏప్రిల్ నుంచి జులై వరకు చాలా అమ్మకాలకు ఇదీ ఒక కారణం పరిగణించవచ్చు. ఫలితంగా అవసరమైన రైతులకు యూరియా దొరకని పరిస్థితి ఏర్పడింది. రియల్‌టైమ్ ద్వారా సేవలు: కూటమి ప్రభుత్వం సాంకేతికతకు పెద్ద పీట వేస్తోంది. యాప్ ద్వారా రియల్‌టైమ్ వాతావరణం, ఇతర సమాచారాలు అందిస్తోంది. కానీ రైతులకు వారి వారి గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణంలో ఎరువులు ఎంత మొత్తంలో ఉన్నాయో తెలియదు. రియల్‌టైమ్‌లో ఎక్కడెంత ఎరువులున్నాయో కనిపిస్తే స్థానిక అవసరాలకు అనుగుణంగా కేటాయింపులు చేయొచ్చు.

## జీఎస్టీ సంస్కరణలతో తక్కువ ధరల్లోనే వినోదం

### : మంత్రి కందుల దుర్గేశ్

అమరావతి సెప్టెంబర్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



దేశంలో పన్ను వ్యవస్థను సులభతరం చేయడం కోసం జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. జీఎస్టీ శ్లాబుల సరళీకరణ.. పర్యాటక, సినిమా రంగాలకు ఊతమందిస్తుందని తెలిపారు. ఈ సంస్కరణలతో తక్కువ ధరల్లోనే వినోదం లభించనుందని వివరించారు. బడ్జెట్ ట్రావెలర్, దేశీయ టూరిజానికి ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. "18 శాతం శ్లాబ్ పరిధిలోకి సినిమా ప్రొడక్షన్ సేవలు తేవడం ద్వారా నిర్మాతలకు ఆర్థికంగా మేలు జరుగుతుంది. పన్నులు తగ్గితే సినిమా, పర్యాటక రంగాల్లో ఉపాధి పెరిగి స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. హోటల్ రూమ్ టారిఫ్‌లు 7,500 లోపు ఉన్న వాటిపై పన్ను 5 శాతానికి తగ్గించారు. రెస్టారంట్ బిల్లులపై పన్ను కూడా 5 శాతానికి తగ్గించారు. వస్తు సేవల పన్నులో సంస్కరణలు తెచ్చిన ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు" అని కందుల దుర్గేశ్ తెలిపారు.

## డబుల్ ఇంజన్ సర్కారుతో ప్రజలు సంతృప్తి చెందేలా

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు

**-రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాము.**

**రాష్ట్రంలో పాటు, నూజివీడు నియోజక వర్గానికి పెద్ద పాలేరుగా పనిచేస్తాను-రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...**





తెలుగు రాష్ట్రం ప్రతినిధి నూజివీడు న్యూస్ సెప్టెంబర్ 5,

నూజివీడు సబ్ కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పౌరసరఫరాలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్టు రైసు కార్డులు పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని, స్మార్టు రైసు కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అధికారం ఇస్తే అభివృద్ధి వైపు నడపాలని, విధ్వంసం వైపు కాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని సమాజంలో గౌరవంగా జీవిస్తున్నారన్నారు. ఒక కిలో బియ్యం 35 రూపాయలకు కొనుగోలు చేసి నిరుపేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం సుమారు 14 లక్షలు కోట్ల అప్పుల చేసి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ఇటువంటి పరిస్థితిలో ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా, , మంచి పరిపాలన దక్షత కలిగిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని పరిస్థితులను చక్కదిద్దుతూ సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. సామాజిక పింఛన్లు రూ 4 వేలు, దివ్యాంగులు పెన్షను రూ 6 వేలు పెంచి అందించడంతో పాటు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ15 వేలు పెన్షన్లను అందించడం మన ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమైందని తెలిపారు. ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు, ఎక్కువ మందికి అందించడం లేదన్నారు. అన్న క్యాంటీన్లలో రూ 5 రూపాయిలకే భోజనం అందజేయడం ద్వారా ప్రతిరోజు సుమారు 2.50 లక్షల పేదవారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రైతాంగానికి ఒక సంవత్సరానికి రూ 20 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామన్న హామీ అమల్లో భాగంగా తొలి విడతగా కేంద్ర, రాష్ట్ర సాయంగా రైతులకు రూ 7 వేలు అందచేశామని అన్నారు. పిల్లలు బాగా చదువు కుంటేనే కుటుంబం ఆర్థికంగా ఉన్నతంగా ఉంటుందనే ఆలోచన చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ 15 వేలు తల్లికి వందనం పేరిట జమచేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల్లో మంచి స్పందన వచ్చిందని అన్నారు. ప్రతి మహిళలు పూర్తిగా సద్వినియోగం చేసు కుంటున్నారని, రాష్ట్రంలో దేవాలయాల్లో బాగా రద్దీ పెరిగిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు చెపుతున్నారని తెలిపారు. మత్స్యకారులకు రూ 20 వేలు అందజేశామని, ధీపం పథకం-2 ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామని తెలిపారు. నేడు స్మార్టు రేషను కార్డులు పంపిణీ ద్వారా ఏ సమయంలోనైనా, ఎక్కడ నుండైనా రేషను పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు, శివారు గ్రామాలకు ఇంటి వద్దకే రేషను పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రేషన్ డీలర్లకు మంచి గౌరవం కల్పించామని, వారు కూడా లబ్ధిదారులకు గౌరవ, మర్యాదలతో రేషను సక్రమంగా అందించాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, వివిధ శాఖల అధికారులు, వివిధ మండలాలు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఎక్కువ సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
సెప్టెంబర్ 06, శనివారం 2025


# ఆసియా కప్ హిస్టరీలో 5 బ్రేక్ చేయలేని రికార్డులు..

క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మక టోర్నమెంట్లలో ఒకటైన ఆసియా కప్ 17వ సీజన్ ప్రారంభం కావడానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉంది. భారత జట్టు అత్యధిక సార్లు ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకుంది. టీమిండియా ఈ ట్రోఫీని 8 సార్లు గెలుచుకుంది. మరోవైపు, శ్రీలంక ఈ టైటిల్‌ను 6 సార్లు గెలుచుకోగా, పాకిస్తాన్ 2 సార్లు గెలుచుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా 9వ సారి ఈ టైటిల్‌ను గెలుచుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఇటువంటి పరిస్థితిలో భారత జట్టు 5 రికార్డుల గురించి తెలుసుకుందాం, వీటిని ఎవరూ బద్దలు కొట్టలేదు.



### ఆసియా కప్‌లో భారత జట్టు అద్భుత రికార్డులు..

1- అత్యధిక టైటిల్స్: ఆసియా కప్ చరిత్రలో, అత్యధిక సార్లు ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకున్న ఏకైక జట్టు భారత జట్టు. ఆసియా కప్ చరిత్రలో భారత జట్టు 11 సార్లు ఫైనల్స్‌కు చేరుకుంది. ఇందులో 8 సార్లు విజయం సాధించింది. ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన జట్లలో భారత జట్టు ఒకటి. ప్రపంచ క్రికెట్‌లో భారత జట్టు ఆధిపత్యాన్ని చూస్తే, మరోసారి ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకోవచ్చని తెలుస్తోంది.

2- 3 వరుస ఆసియా కప్ విజయాలు: ఆసియా కప్ టైటిల్‌ను వరుసగా 3 సార్లు గెలుచుకున్న ఏకైక జట్టు భారత జట్టు. టీమిండియా వరుసగా 3 సార్లు ఈ ఘనతను సాధించింది. హ్యాట్రిక్ విజయాలను సాధించింది. ఏ జట్టు కూడా దీనికి దగ్గరగా కూడా రాలేదు. భారత జట్టు 1988, 1990, 1995 సంవత్సరాల్లో ఈ ఘనతను సాధించింది. శ్రీలంక 2004, 2008లో ప్రయత్నించింది. కానీ భారత జట్టు రికార్డును బద్దలు కొట్టడంలో విఫలమైంది.

3- అత్యధిక పరుగుల తేడాతో విజయం: ఆసియా కప్ చరిత్రలో, అత్యధిక పరుగుల తేడాతో గెలిచిన ఏకైక జట్టు టీం ఇండియా. 2008లో, భారత జట్టు హాంకాంగ్‌ను 256 పరుగుల రికార్డు తేడాతో ఓడించి చరిత్ర సృష్టించింది. ఈ రికార్డు నేటికీ చెక్కుచెదరకుండా ఉంది.

4- తక్కువ బంతుల్లో ఫైనల్ గెలవడం: ఆసియా కప్ చరిత్రలో అతి తక్కువ బంతుల్లో మ్యాచ్ గెలిచిన రికార్డు కూడా భారత జట్టు సొంతం. 2023లో జరిగిన ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీలకం కేవలం 50 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి ప్రతిస్పందనగా టీమ్ ఇండియా కేవలం 37 బంతుల్లోనే వికెట్ కోల్పోకుండా ఈ లక్ష్యాన్ని సులభంగా చేరుకుంది.

5- ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు: ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు భారత మాజీ కెప్టెన్, లెజెండరీ బ్యాటర్ రోహిత్ శర్మ పేరు మీద ఉంది. అతను ఆసియా కప్‌లో 37 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో, అతను 40 సిక్సర్లు కొట్టిన ఘనతను సాధించాడు. రోహిత్ వన్డేల్లో 28, టీ20లో 12 సిక్సర్లు కొట్టాడు.

# 27 ఏళ్లుగా ఏ కెప్టెన్‌కు సాధ్యం కాలే.. కట్‌చేస్తే.. ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన ప్రపంచ విజేత

దక్షిణాఫ్రికా జట్టు ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించింది. 27 సంవత్సరాలలో తొలిసారిగా, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ గడ్డపై వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. టెంబా బావుమా కెప్టెన్సీలో దక్షిణాఫ్రికా జట్టు ఈ గొప్ప ఘనతను సాధించింది. లార్డ్స్‌లోని చారిత్రాత్మక మైదానంలో జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్‌ను 5 పరుగుల తేడాతో ఓడించి ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. దీంతో, దక్షిణాఫ్రికా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌ను దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుచుకుంది.



### ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన టెంబా బావుమా..

1998 తర్వాత ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా సాధించిన తొలి వన్డే సిరీస్ విజయం ఇది. 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఇంగ్లాండ్ గడ్డపై దక్షిణాఫ్రికా ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను గెలుచుకోవడానికి నాయకత్వం వహించిన కెప్టెన్‌గా టెంబా బావుమా ఇప్పుడు నిలిచాడు. దక్షిణాఫ్రికా చివరిసారిగా 1998లో ఆడమ్ హోలియోకే జట్టును 2-1 తేడాతో ఓడించి ఇంగ్లాండ్‌లో వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ ప్రస్తుత విజయానికి ముందు ఆ జట్టు 2008, 2012, 2017, 2022లో ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వన్డే సిరీస్‌లను కోల్పోయారు.

### వన్డే సిరీస్‌ను కోల్పోయిన ఇంగ్లాండ్ జట్టు..

మే 1998లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లాండ్ 2-1 తేడాతో గెలుచుకుంది. ఆ సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. ఆ తర్వాత చివరి మ్యాచ్‌ను ఏడు వికెట్ల తేడాతో గెలుచుకోవడం ద్వారా ఇంగ్లాండ్ తన గౌరవాన్ని కాపాడుకుంది. ఇంగ్లాండ్ జట్టు మరోసారి దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను తన సొంత మైదానంలో కోల్పోయింది. ఇప్పుడు సిరీస్‌లోని మూడవ మ్యాచ్‌ను గెలవడం ద్వారా తన గౌరవాన్ని కాపాడుకునే అవకాశం ఉంది. సిరీస్‌లోని చివరి మ్యాచ్ సెప్టెంబర్ 7న సౌతాంప్టన్‌లో జరుగుతుంది.

### దక్షిణాఫ్రికా జట్టు 8 వికెట్లు కోల్పోయి 330 పరుగులు..

గురువారం రాత్రి లండన్‌లో ముగిసిన రెండో వన్డే మ్యాచ్ గురించి మాట్లాడుకుంటే, టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా జట్టు 8 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఐడెన్ మార్క్రామ్, ర్యాన్ రికెల్టన్ జట్టుకు గొప్ప ఆరంభాన్ని ఇచ్చారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్‌ల మధ్య 13.1 ఓవర్లలో 73 పరుగుల భాగస్వామ్యం ఉంది. రికెల్టన్ 33 బంతుల్లో 35 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ టెంబా బావుమా కేవలం నాలుగు పరుగులు చేసి ఔటయ్యాడు. ఐడెన్ మార్క్రామ్ 64 బంతుల్లో ఒక సిక్స్, ఆరు ఫోర్ల సహాయంతో 49 పరుగులు చేశాడు. గొప్ప ఆరంభం ఉన్నప్పటికీ, దక్షిణాఫ్రికా జట్టు 19 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక్కడి నుంచి మాథ్యూ బ్రీట్జ్కే ట్రిస్టన్ స్టబ్స్‌తో కలిసి నాల్గవ వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం ద్వారా జట్టును బలమైన స్థితిలో ఉంచాడు.

### 5 పరుగుల తేడాతో ఓడిపోయిన ఇంగ్లాండ్ జట్టు..

బ్రీట్జ్కే 77 బంతుల్లో 85 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. అతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. దీంతో పాటు, స్టబ్స్ 58 పరుగులు సాధించగా, డెవాల్డ్ బ్రెవిస్ 42 పరుగులు జట్టు ఖాతాలోకి చేర్చాడు. ఇంగ్లాండ్ తరపున జోఫ్రా ఆర్చర్ అత్యధికంగా నాలుగు వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ రెండు విజయాలు సాధించాడు. వీటితో పాటు, జాకబ్ బెథెల్ ఒక వికెట్ తీశాడు. దీనికి ప్రతిస్పందనగా, ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 325 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆతిథ్య జట్టు తరపున జోస్ బట్లర్, జో రూట్ 61-61 పరుగులు సాధించగా, జాకబ్ బెథెల్ 58 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను గెలిపించలేకపోయాడు. దక్షిణాఫ్రికా తరపున నాంద్రే బర్గర్ మూడు వికెట్లు పడగొట్టాడు. కేశవ్ మహారాజ్ రెండు విజయాలు సాధించాడు.

# ఫ్యాన్స్ బీ రెడీ.. ఆసియాకప్‌లో భారత్ తొలి మ్యాచ్‌కు రంగం సిద్ధం..



సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో జరిగే ఆసియా కప్ భారతదేశానికి ఎంతో కీలకమైంది. వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్ కోసం సన్నాహాలను దృష్టిలో ఉంచుకుని ఆసియాకప్‌నకు ప్రాధాన్యం పెరిగింది. భారత జట్టు సెప్టెంబర్ 10న దుబాయ్ స్టేడియంలో యూఏఈతో ఆడటం ద్వారా తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది.

భారత జట్టు సెప్టెంబర్ 9 నుంచి యూఏఈతో ప్రారంభమయ్యే టీ20 ఆసియా కప్‌లో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో పాల్గొంటుంది. టీమిండియా ఆటగాళ్లందరూ సెప్టెంబర్ 4 నాటికి దుబాయ్ చేరుకోవాలని బీసీసీఐ నుంచి ఆదేశాలు అందాయి. జట్టు తొలి శిక్షణా సెషన్ ఈరోజు, సెప్టెంబర్ 5 నుంచి ఐసీసీ అకాడమీలో జరుగుతుంది. ఆసియా కప్ 2025లో భారత జట్టు పూల్ ఏలో ఉంది. ఇందులో యూఏఈ, ఒమన్, పాకిస్తాన్ జట్లు కూడా ఉన్నాయి. సెప్టెంబర్ 10న జరిగే యూఏఈ జట్టుతో భారత జట్టు టోర్నమెంట్‌లో తన మొదటి మ్యాచ్ ఆడాలి.

సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహించనున్న ఆసియా కప్ భారతదేశానికి చాలా ముఖ్యమైనది. వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్ కోసం సన్నాహాలు దృష్టిలో ఉంచుకుని దీనిని ప్రాధాన్యత పెరిగింది. భారత జట్టు సెప్టెంబర్ 10న దుబాయ్ స్టేడియంలో %ఖూాజు%తో ఆడటం ద్వారా తన ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఈ వేదికపై భారత జట్టు రికార్డు దాదాపు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లకు సమానం, ఇప్పటివరకు ఇక్కడ 9 మ్యాచ్‌లు ఆడింది. వీటిలో టీం ఇండియా 5 మ్యాచ్‌లు గెలిచి 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.

### భారత్, UAE మధ్య మ్యాచ్ ఎప్పుడు ప్రారంభమవుతుంది?

ఆసియా కప్ 2025 షెడ్యూల్ ప్రకటించినప్పుడు, అన్ని మ్యాచ్‌లు భారత సమయం ప్రకారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ %ఖూాజు%లో మండుతున్న వేడిని దృష్టిలో ఉంచుకుని, నిర్వాహక కమిటీ మ్యాచ్‌ల ప్రారంభ సమయాన్ని అరగంట ముందుకు తీసుకురావాలని నిర్ణయించింది. అందువల్ల, ఇప్పుడు భారత్ వర్సెస్ యూఏఈ మధ్య జరిగే ఈ మ్యాచ్ భారత సమయం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ రాత్రి 7:30 గంటలకు జరుగుతుంది.

# స్టైల్ మారింది నా నడక మారింది.. ఆసియా కప్‌కు ముందు పాండ్యా న్యూ లుక్

ఆసియా కప్ 2025 ప్రచారానికి ముందు హార్దిక్ పాండ్యా ఇన్‌స్టాగ్రామ్‌లో కొత్త హెయిర్ స్టైల్‌తో సందడి చేయనున్నాడు. తన స్టైలిష్ మేకోవర్‌లకు పేరుగాంచిన ఈ టీమిండియా ఆల్ రౌండర్ "న్యూ మీ" లుక్‌తో ఆసియా కప్ టోర్నమెంట్‌లో తమ ప్రయాణాన్ని ప్రారంభించడానికి సిద్ధమవుతున్నాడు.



ఆసియా కప్ 2025 ప్రారంభానికి మరికొద్ది రోజులే మిగిలి ఉండగా, టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా సరికొత్త లుక్‌తో అభిమానులను ఆకట్టుకున్నాడు. తన అభిమానులను ఆశ్చర్యపరిచేలా, హార్దిక్ తన హెయిర్ స్టైల్‌ను పూర్తిగా మార్చుకున్నాడు. ఈ కొత్త లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆసియా కప్‌లో భారత జట్టు తమ ప్రయాణాన్ని ప్రారంభించడానికి సిద్ధమవుతున్న వేళ, హార్దిక్ పాండ్యా తన ఇన్‌స్టాగ్రామ్‌లో తన కొత్త హెయిర్ స్టైల్ ఫోటోలను షేర్ చేశారు. ఈ ఫోటోలలో హార్దిక్ పొట్టి జుట్టుతో, దానికి సాండీ బ్లోండ్ కలర్ వేసుకుని కనిపించాడు. ఈ ఫోటోలకు "న్యూ మీ!" (%చీవష వీవ%!) అనే క్యాప్షన్ ఇచ్చాడు. ఈ కొత్త లుక్ హార్దిక్ అభిమానుల నుంచి విపరీతమైన స్పందనను పొందింది. చాలా మంది అతని స్టైల్‌ను మెచ్చుకుంటూ కామెంట్లు పెడుతున్నారు. కొంతమంది అభిమానులు అతని కొత్త హెయిర్ స్టైల్‌ను ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ బెన్ స్టోక్స్, వెస్టిండీస్ ఆటగాడు నికోలస్ పూరన్‌తో పోల్చుతున్నారు. ఈ లుక్ హార్దిక్ స్టైలిష్ పర్సనాలిటీకి మరో ఉదాహరణగా నిలిచిందని అంటున్నారు. ఆసియా కప్ 2025లో టీమ్ ఇండియాకు హార్దిక్ పాండ్యా ఒక కీలకమైన ఆటగాడు కానున్నాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో అతని అనుభవం జట్టుకు చాలా అవసరం. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు లేని ఈ టోర్నమెంట్‌లో, హార్దిక్ సీనియర్ ప్లేయర్‌గా కీలక పాత్ర పోషించాల్సి ఉంది. గతంలో ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు నాయకత్వం వహించిన హార్దిక్, ఈసారి ఆసియా కప్‌లో తన కొత్త లుక్‌తో పాటు, మైదానంలో తన ఆటతీరుతో కూడా అదరగొడతాడని అభిమానులు ఆశిస్తున్నారు.

# 2 ఏళ్లుగా టీమిండియాకు దూరం.. కట్‌చేస్తే.. ఒకే ఓవర్లో 6 సిక్సర్లు.. గట్టిగా ఇచ్చిపడేసిన ధోని క్లోజ్ ఫ్రెండ్

**భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించడానికి చాలా మంది ఆటగాళ్ళు తరచుగా ఇబ్బంది పడుతుంటారు. జట్టులో చోటు సంపాదించాలంటే, ఆటగాళ్ళు దేశీయ, ఐపీఎల్‌లో సత్తా చాటాల్సి ఉంటుంది. తద్వారా వారు భారత జట్టులో చోటు సంపాదించగలరు. ఇంతలో, ఓ ఆటగాడు దులీప్ ట్రోఫీ 2025లో తన అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించినప్పటికీ, ఈ ఆటగాడు భారత జట్టులో చోటు సంపాదించలేకపోతున్నాడు. అసలు విషయం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం?**

బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న 2025 దులీప్ ట్రోఫీ రెండవ సెమీఫైనల్లో వెస్ట్ జోన్ బ్యాట్స్‌మన్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి తిరిగి తీసుకువచ్చి బలమైన స్థితికి తీసుకువచ్చాడు. అతని ఇన్నింగ్స్ వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి రక్షించి బలమైన స్థితిలో ఉంచడానికి పనిచేసింది. ఈ సమయంలో రుతురాజ్ గైక్వాడ్ బౌండరీల వర్షం కురిపించాడు. కానీ, చివరికి అతనికి మ్యాచ్ మధ్యలో ఊహించని సంఘటన చోటు చేసుకోవడంతో అతని హృదయాన్ని ముక్కలు చేసేసింది. దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో, వెస్ట్ జోన్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. అయితే, జట్టుకు చాలా చెడ్డ ఆరంభం లభించింది. ఓపెనర్లు త్వరగా పెవిలియన్‌కు తిరిగి వచ్చారు. జట్టు స్కోరు రెండు వికెట్లు కోల్పోయి 10 పరుగులు మాత్రమే అయింది. జట్టు ఇబ్బందుల్లో ఉన్నట్లు కనిపించింది. ఇటువంటి పరిస్థితిలో, రుతురాజ్ గైక్వాడ్ క్రీజులోకి అడుగుపెట్టి తన బాధ్యతను చాలా చక్కగా నిర్వర్తించాడు. అతను మొదట వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఆర్య దేశాయ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్వహించాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 82 పరుగుల ముఖ్యమైన భాగస్వామ్యం నెలకొల్పారు. దేశాయ్ 40 పరుగులు అందించగా, గైక్వాడ్ నిరంతరం పరుగులు చేస్తూ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు.



తెలుగురాష్ట్రం దినపత్రిక



# ఎట్టకేలకు ఓ అవకాశం

హీరోయిన్ కీర్తి సురేష్‌కు ఒక్కటంటే ఒక్క ఛాన్స్ కూడా రావడం లేదు. అదిగో ఇదిగో అని ఆమె పేరు పలు సినిమాల విషయంలో పరిశీలన వరకు వచ్చి బ్రేకులు పడుతున్నాయి. దీంతో దాదాపు తొమ్మిది నెలలుగా ఈ అమ్మడు ఖాళీగా ఉంది. గత ఏడాది డిసెంబర్‌లో ఆమె పెళ్లి చేసుకొంది. పెళ్లి జరిగిన మూడు రోజులకే తన హిందీ సినిమా ప్రమోషన్‌లో పాల్గొంది. కేరీర్ విషయంలో అంత కమిట్‌మెంట్ చూపింది. పెళ్లి తర్వాత కూడా సినిమాలు చేస్తానని ముందే చెప్పింది. కానీ పెళ్లి తర్వాత కీర్తి సురేష్ కొత్తగా ఒక్క సినిమా కూడా సైన్ చెయ్యలేకపోయింది. హిందీలో ఆమె మొదటి చిత్రం ఫ్లాప్ కావడం, తెలుగులో ఆమెని పెద్ద సినిమాల్లో తీసుకోకపోవడంతో గ్యాప్ పెరిగిపోయింది. తమిళంలో ఆమెకి మొదటి నుంచి అంతంతమాత్రంగానే అవకాశాలు వచ్చాయి. చివరికి ఈ భామకు తమిళంలో ఓ అవకాశం రావడం విశేషం. మిస్కిన్ దర్శకత్వంలో చేయబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఇక ప్రస్తుతం ఈ భామ సోషల్ మీడియాపైన ఎక్కువగా దృష్టి పెడుతోంది.

## అన్ని సినిమాలు.. ఆ సినిమాల్లా

# సక్సెస్ కాలేవు: కరణ్ జోహార్

ఈ ఏడాది ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజై గ్రాండ్ సక్సెస్‌ని అందుకున్న రెండు సినిమాలు మహావతార్ నరసింహా, సయారా. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమాలు వందల కోట్ల బిజినెస్ చేశాయి. అయితే తాజాగా ప్రముఖ బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ ఈ సినిమాలపై కామెంట్ చేశారు. తేజా సజ్జా హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మిరాయ్'. ఈ సినిమాను ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హిందీలో కరణ్ జోహార్ విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్‌తో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఓ విలేకరి పెద్ద హీరోలు నటిస్తున్న భారీ బడ్జెట్ సినిమాలు ఎందుకు ఫ్లాప్ అవుతున్నాయని ప్రశ్నించారు. దీనికి "ప్రతి సినిమా ఫలితం ముందే రాస పెట్టి ఉందుటంది. పెద్ద హీరోలతో తీసిన భారీ బడ్జెట్ చిత్రాలు కూడా హిట్ అయ్యాయి. కాకపోతే పరిస్తితులుల బాగా లేవు. లేవు. అందుకే ఇప్పుడందరూ సినిమాను మరోసారి అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబట్టి మనం ఎవరినీ తప్పుపట్టలేము. మరోవైపు కొత్త వారితో తీసిన సినిమాలు కొన్ని సక్సెస్ అయితే.. మరికొన్ని ఫెయిల్ అవుతాయి. సంగీతాన్ని ప్రధానంగా తీసుకుని వచ్చే ప్రతి సినిమా సయారాలా హిట్టవలేదు. యానిమనేషన్ సినిమాలు కూడా ఎన్నో వస్తుంటాయి, పోతుంటాయి. అవన్నీ మహావతార్ నరసింహకు దరిదాపుల్లోకి కూడా రాలేవు" అని కరణ్ జోహార్ అన్నారు



## ఒటిటిలోకి లేటెస్ట్ హారర్ కామెడీ చిత్రం..

# బకాసురా..

హారర్ కామెడీ జోనర్ వచ్చే సినిమాలకు ఎప్పుడూ మంచి ప్రేక్షకాదరణ ఉంటుంది. చిన్నాపెద్దా తేడా లేకుండా ఈ సినిమాలను అందరూ ఎంజాయ్ చేస్తుంటారు. అయితే ఇందులో కొన్ని సినిమాలు సూపర్ హిట్ కాగా.. కొన్ని మాత్రం బాక్సాఫీస్ వద్ద బోల్తా పడుతుంటాయి. అయితే హారర్ కామెడీ జోనర్‌లో లేటెస్ట్‌గా వచ్చిన చిత్రం 'బకాసుర రెస్టారెంట్' కామెడియన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రవీణ్, వైవా హర్షలు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించారు. ఆగస్టు 8వ తేదీన విడుదలైన ఈ సినిమా అంతగా సక్సెస్ కాలేదు. అయితే ఈ సినిమా ఇప్పుడు ఒటిటిలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 12వ తేదీ నుంచి బకాసుర రెస్టారెంట్ సినిమా ప్రముఖ ఒటిటి సంస్థ 'సన్ నెక్ట్స్'లో స్ట్రీమింగ్ కానుంది. ఈ మేరకు అధికారికంగా ప్రకటన కూడా విడుదల అయింది. ఇక ఈ సినిమాలో) కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్ ముఖ్యపాత్రల్లో నటించారు. ఎస్‌జె శివ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. రెస్టారెంట్ బిజినెస్ పెట్టాలనేకొనే ఓ వ్యక్తి జీవితంలోకి బాగా ఆకలితో ఉండే ఆత్మ రావడం.. దానితో అతడు ఎదురుకున్న సమస్యలు ఏంటీ.. చివరకు ఆ వ్యక్తి రెస్టారెంట్ పెట్టాడా? లేదా? అనేదే ఈ సినిమా సారాంశం. మరి ఈ సినిమా ఒటిటిలో ప్రేక్షకులను ఎలా అలరిస్తుందో చూడాలి.




# 19న 'వీర చంద్రహాస'



కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఎంవి రాధాకృష్ణ తెలుగులో విడుదల చేస్తున్న కన్నడ చిత్రం 'వీర చంద్రహాస'. సెప్టెంబర్ 19న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు ఆయన ప్రకటించారు. ఇటీవల ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టించి మూడు వందల కోట్లు కలెక్షన్స్ రాబట్టిన మహావతార్ నరసింహ చిత్రం తర్వాత హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో విడుదల చేస్తున్న వీర చంద్రహాస చిత్రంపై మంచి అంచనాలు నెలకొన్నాయి. కేజీయఫ్, సలార్ లాంటి యాక్షన్ చిత్రాలకు సంగీతం అందించి మ్యూజిక్ డైరెక్టర్‌గా ఒక సంచలనం సృష్టించిన రవి బస్రూర్.. 'వీర చంద్రహాస' చిత్రానికి దర్శకత్వం వహించారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రంలో శిథిల్ శెట్టి, నాగశ్రీ జిఎస్, ప్రసన్న శెట్టిగార్ మందార్తి, ఉదయ్ కడబాల్, రవీంద్ర దేవాడిగ, నాగరాజ్ సర్వేగర్, గుణశ్రీ ఎం నాయక్, శ్రీధర్ కాసర్కోడు, శ్వేత అరెహోల్, ప్రజ్వల్ కిన్నాల్ ప్రధాన పాత్రలు పోషించారు. ఓంకార్ మూవీస్ బ్యానర్‌పై ఎన్‌ఎస్ రాజ్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. కన్నడలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇటీవల హీరో విశ్వక్ సేన్ విడుదల చేసిన ట్రైలర్ కు మంచి స్పందన వచ్చింది. వీర చంద్రహాస అనేది 'మహాభారతం'లోని అశ్వమేధిక పర్వంలోని కథ. ఇది ఒక అనాథ కుర్రాడి గొప్ప కథను చెబుతుంది. చిత్ర నిర్మాత ఎంవి రాధాకృష్ణ మాట్లాడుతూ "కన్నడలో విడుదలైన 'వీర చంద్రహాస' చిత్రం హిట్ టాక్‌తో పాటు మంచి వసూళ్లను రాబడుతోంది. ఈ మూవీ తెలుగు రైట్స్ దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ చిత్రానికి తెలుగు ఆడియెన్స్ బ్రహ్మరథం పడతారని ఆశిస్తున్నా. తనదైన సంగీతంతో అందర్నీ మెప్పించిన రవి బస్రూర్ దర్శకుడిగానూ సత్తా చాటడం సంతోషంగా ఉంది" అని అన్నారు. సంగీత దర్శకుడు, దర్శకుడు రవి బస్రూర్ మాట్లాడుతూ.. "డైరెక్టర్‌గా నేను రూపొందించిన ఈ సినిమాను కన్నడ ప్రేక్షకులు బాగా ఆదరించారు. తెలుగు ఆడియెన్స్‌కు కూడా కచ్చితంగా నచ్చుతుందని భావిస్తున్నా"అని తెలిపారు.

## కూతురి కోసం కీలక నిర్ణయం

# తీసుకున్న అలియా భట్!

- **కూతురు రాహా కోసం జోనర్ మార్చుకుంటున్న అలియా భట్**
- **ఇకపై తేలికపాటి కామెడీ సినిమాలకే ప్రాధాన్యత ఇస్తానని వెల్లడి**
- **రాహా చూసి నవ్వుకునే చిత్రాలు చేయాలన్నదే తన కోరికని కామెంట్**

బాలీవుడ్ హీరోయిన్ అలియా భట్ తన కెరీర్ విషయంలో ఓ ఆసక్తికరమైన నిర్ణయం తీసుకున్నారు. ఒకవైపు నటిగా బిజీగా ఉంటూనే, కుటుంబానికి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చే ఆమె, తన గారాల పట్టి రాహా కోసమే ఈ మార్పు చేసుకోబోతున్నట్టు వెల్లడించారు. భవిష్యత్తులో తాను నటించే సినిమాల జోనర్‌ను పూర్తిగా మార్చనున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటివరకు 'గంగూబాయి కతియావాడి', 'రాజీ' వంటి సీరియస్ చిత్రాలతో నటిగా ఎన్నో ప్రశంసలు అందుకున్న అలియా, ఇకపై తేలికపాటి కామెడీ కథలను ఎంచుకోవాలని భావిస్తున్నట్టు తెలిపారు. దీనికి ప్రధాన కారణం తన కుమార్తె రాహా అని ఆమె పేర్కొన్నారు. "ఇప్పటివరకు నా కూతురు రాహా చూసి ఆనందించే ఒక్క సినిమా కూడా నేను చేయలేదు. అందుకే భవిష్యత్తులో తను చూసి నవ్వుకునేలాంటి ఒక సినిమా ప్రపంచాన్ని సృష్టించాలనుకుంటున్నా. నా కూతురే నా జోనర్ మార్పుకు కారణం. ఇప్పటికే కొన్ని ప్రాజెక్టులను అంగీకరించాను, వాటి వివరాలు త్వరలోనే వెల్లడిస్తాను" అని అలియా వివరించారు.

ప్రస్తుతం తన భర్త రణ్‌బీర్ కపూర్‌తో కలిసి 'లవ్ అండ్ వార్' చిత్రంలో నటిస్తున్న అనుభవాలను కూడా ఆమె పంచుకున్నారు. షఉటింగ్, కుటుంబాన్ని బ్యాలెన్స్ చేయడంపై మాట్లాడుతూ.. "మేమిద్దరం షూటింగ్‌లో ఉన్నప్పుడు రాహాను చూసుకోవడం కాస్త సవాలుగా ఉండేది. ఈ సినిమా షూటింగ్ ఎక్కువగా రాత్రి సమయాల్లోనే జరిగింది. దీంతో పగలంతా రాహాతో గడిపి, రాత్రిపూట షూటింగ్‌కు హాజరయ్యాం. కొన్నిసార్లు రాహా సెట్స్‌కు వచ్చి మాతో సరదాగా గడిపేది" అని ఆమె తెలిపారు.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339